"నువ్వు రావద్దు.."

"నే నొత్తాను."

"చెప్తే నీక్కాదూ.."

"అబ్బా.."

"ఎక్కడికి పడితే అక్కడికి రాకూడదు పిల్లలు."

"నే నొత్తా డాడీ.."

"వద్దు.."

మరోసారి గట్టిగా చెప్పేసి వడి వడిగా అడుగులు వేస్తూ వెళ్లి పోయాడు రామ్మూర్తి.

వెనక్కి ఒక్కసారి కూడా చూడలేదు. అతను చేసిన తప్పదే.

ఇంటి నుంచి అర మైలు దూరం నడిచి వెళ్లాడు. మంచి సెంటరు. వాహనాలు; జనం రద్దీగా వున్నారు.

"డాడీ.." రామ్మూర్తికి లీలగా వినిపించింది పిలుపు.

తనని కాదని ముందుకి అడుగు వేసాడు.

"డాడీ." మరో మారు పిలుపు వినిపించింది.

ఆగి, వెనక్కి తిరిగి చూసాడు. పరిగెత్తు కుంటూవచ్చాడు రామ్మూర్తి ముద్దుల కొడుకు.

"రావద్దని చెప్పానా?" కోపంగా అన్నాడు రామ్మూర్తి.

"అబ్బా... నేవత్తా" నవ్వుతూ అన్నాడు రామ్మూర్తి కొడుకు.

"ఇంటికెళిపో.." అనలేక పోయాడు. ఎందు కంటే యిల్లు చాలా దూరంగా వుంది.

"పద యింటికి దిగ బెట్టేస్తా."

"నేవత్తా" ఏడుపు అందుకున్నాడు.

"వద్దు." రామ్మూర్తి కొడుకుని ఎత్తుకుని యింటి వేపు అడుగులు వేసాడు.

రామ్మూర్తి కొడుకు ఏడుపు ఎక్కువ చేసాడు.

"నోర్ముయ్.." అన్నాడు రామ్మూర్తి.

అయినా ఏడుపు ఆపలేదు. మరీ ఎక్కువ చేసాడు.

ఊళ్ళో పిల్లల్ని ఎత్తుకు వెళిపోతున్న వాళ్ళు ఎక్కువై పోయారు.

ఇద్దరు ముగ్గురు అనుమానంగా రామ్మూర్తి వేపు, ఏడుస్తున్న కుర్రాడి వేపు చూసారు.

వాళ్ల కళ్లల్లో అనుమానం రామ్మూర్తి పిరికి గుండెని పట్టి లాగాయి.

"నోర్ముయ్ వెధవా.." శిర మీద ఒక్కటి వేసాడు.




అంగర వెంకటశివప్రసాదరావు

రామ్మూర్తి కొడుకు ఏడుపు తారస్థాయికి పెంచాడు.

ఆగిపోయాడు రామ్మూర్తి.

"నోర్మూస్తావా లేదా..!" అదమాయిస్తూ అడిగాడు.

"ఎవరి పిల్లాడు?" అనుమానంగా అడి గాడు దారిన పోతున్న పెద్దమనిషి.

"మా అబ్బాయే.." చెప్పాడు రామ్మూర్తి.

"మరెందుకు ఏడుస్తున్నాడు" అడిగాడు.

ఏం సమాధానం చెప్పాలో అర్థం కాలేదు రామ్మూర్తికి.

అవతలి మనిషికి అనుమానం దృఢమై పోయింది.

"ఆగు" గట్టిగా అరిచాడు అతను.

ఆగి పోయాడు రామ్మూర్తి.

"ఎక్కడ్నించి తీసుకొస్తున్నావ్.." గట్టిగా అడిగాడు.

"మా అబ్బాయే..!" రామ్మూర్తి జడిసి నెమ్మదిగా చెప్పాడు.

"మరైతే ఎందుకేడుస్తున్నాడంటే చెప్ప వేం.." గదమాయించాడు.

"అదే..." నసిగాడు రామ్మూర్తి.

జనం మూగి పోయారు. ఎంబ్రాసింగ్ పొజి షన్ అంటే యిదే.

రామ్మూర్తి కొడుకు చెవుకోసిన మేకలా ఏడుస్తున్నాడు.

"చూస్తే పెద్ద మనిషిలా వున్నాడు. ఇవేం బుద్ధులమ్మా.." ఎవరో ఆడ మనిషి అంటోంది.

"వదలకండి. పోలీసులకి అప్పజెప్పండి." ఒక పౌరుడి సలహా.

"మా అబ్బాయే నండీ.." రామ్మూర్తికి తిక్కరేగి అరిచాడు. నలుగురూ నాలుగు మాటలంటున్నారు.

"ఆ ముందు జంక్షన్లో బీటు కానిస్టేబుల్ వుంటాడు. అక్కడికి తీసుకెళ్లండి." ఎవరో అన్నారు.

"మా అబ్బాయేనండీ.. నాతో వస్తానని అల్లరి చేస్తుంటే యింటికి దిగ బెట్టేస్తున్నాను." నెత్తీనోరు మొత్తుకున్నాడు రామ్మూర్తి.

"ఎత్తుకొచ్చిన వాడు నిజం చెప్తాడా! నాలుగు తగల్నిస్తే నిజం చెప్తాడు."

రామ్మూర్తి పరిస్థితి మరీ దిగజారి పోయింది.




కొడుకు వేపు చూసాడు. ఏడుపు ఆపి చోద్యం చూస్తున్నాడు వెధవ.

దూరంగా బీటు కానిస్టేబులు ఈల విని పిస్తోంది.

ఎవరూ ధైర్యం చేసి రామ్మూర్తిని పోలీసు స్టేషనుకి తీసు కెళ్లటం లేదు. ఎందుకంటే అక్కడ సాక్ష్యం చెప్పాలి.

ఇంతలో ఆపద్బాంధవుడిలా ఒక మనిషి గుంపుని తోసుకుని ముందు కొచ్చాడు.

రామ్మూర్తి ఆ మనిషి వేపు దీనంగా చూసాడు. జనం చూస్తున్నారు. రామ్మూర్తి కొడుకుని అతను రామ్మూర్తి చేతుల్లోంచి తీసుకున్నాడు.

"బాబూ... నీ పేరేంటి..." అడిగాడు.

"లామూ.." చెప్పాడు రామ్మూర్తి కొడుకు ముద్దుగా.

"అదేంటమ్మా..?" అటు చూపిస్తూ అడిగాడు.

అదేంటో చెప్పాడు రామ్మూర్తి కొడుకు.

"ఇదేంటమ్మా.." అడిగాడు అతను.

ఇదేంటో చెప్పాడు రామ్మూర్తి కొడుకు.

జనం వింతగా చూస్తున్నారు.

"ఆయనెవరమ్మా.." అడిగాడు అతడు రామ్మూర్తిని చూపించి.

ఆ కుర్రాడు ఏం చెప్తాడో అని అంతా చెవులు రిక్కించి వింటున్నారు. వాడు చెప్పే దాన్ని బట్టి వుంటుంది రామ్మూర్తి బతుకు.

"డాడీ..." ఆనందంగా చెప్పాడు రామ్మూర్తి కొడుకు.

అంతా తేలిగ్గా వూపిరి తీసుకున్నారు.

'రక్షించావురా భగవంతుడా' అనుకున్నాడు రామ్మూర్తి మనసులో.

అభిరుచి గల పాఠకులకు
శ్రీ శ్రీనివాసా వారి సరికొత్త నవలలు!
జూలై 12 విడుదల!

ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి
సీరియల్ నవల
స్వయంసిద్ధ — రూ.20/-

ఆర్. సంధ్యాదేవి
నవల
కీర్తిప్రియ — రూ.20/-

తెలుగు పాఠకుల అభిమాన రచయిత్రి
నవల
జ్వాలాప్రాకారం — రూ.20/-

కొమ్మూరి సాంబశివరావు
అర్ధరాత్రి పిలుపు — రూ.25/-

శ్రీ శ్రీనివాస పబ్లిషింగ్ హౌస్
ఎ.టి. అగ్రహారం, గుంటూరు-522 004

STUDY DIRECTLY
B.A, | B.Com, | M.A.

- ఏ విద్యార్హత అవసరము లేదు.
- ఎంట్రెన్సు పరీక్ష లేదు.
- 25 సం॥లు నిండిన వారు B.A/B.Com చదువుటకు అర్హులు.
- 35 సం॥లు నిండిన వారు M.A చదువుటకు అర్హులు.
- రికగ్నైజ్డ్ డిగ్రీ కనుక పై చదువులకు, ప్రమోషన్లకు, ఉద్యోగములకు ఉపయోగించును.

పూర్తి వివరములు గల ప్రాస్పెక్టస్‌కై రు. 5/-లు (M.O) పంపండి.

VIJAYA INSTITUTE OF CORRESPONDENCE COURSES
LALITHA COLONY (DABAGARDEN)
VISAKHAPATNAM-20
RAMANA